# పాఠం 3 ఉత్పత్తి, ఉపాధి

## కీలక భావనలు

- **ఉత్పత్తి:** ఏదైన ఒక వస్తువునకు ప్రయోజనాన్ని కలిగించే ప్రక్రియను "ఉత్పత్తి" అందురు.
- **ఉపాధి:** ఆదాయాన్ని ఇచ్చే ఉత్పత్తి ప్రక్రియలో పని కలిగియుండటాన్ని "ఉపాధి" గా చెప్పవచ్చు.
- **ఆర్థిక వ్యవస్థలోని రంగాలు:** వ్యవసాయ రంగం (ప్రాథమిక రంగం), పారిశ్రామిక రంగం (ద్వితీయ రంగం), సేవా రంగం (తృతీయ రంగం)
- **వ్యవసాయ రంగం:** వ్యవసాయం, మత్స్య పరిశ్రమ, అటవీ, గనులకు సంబంధించిన పనులను వ్యవసాయ రంగంగా పిలుస్తాము. ఈ రంగం ఉత్పత్తి ప్రక్రియలో ప్రకృతి ప్రధాన పాత్రను పోషిస్తుంది.
- **పారిశ్రామిక రంగం:** యంత్రాలు, యంత్రపరికరాలను ఉపయోగించి వస్తువులను ఉత్పత్తి చేసే రంగాన్ని పారిశ్రామిక రంగం అందురు.
- **సేవా రంగం:** కంటికి కనిపించని సేవలను ఉత్పత్తి చేసే రంగాన్ని సేవా రంగం.
- **GDP:** Gross Domestic Product ( స్థూల దేశీయ ఉత్పత్తి).
- **స్థూల దేశీయోత్పత్తి:** ఒక సంవత్సర కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవల విలువను స్థూల దేశీయోత్పత్తి అందురు.
- ఒకే వస్తువును రెండు లేదా అంత కంటే ఎక్కువ సార్లు లెక్కకట్టడాన్ని నివారించడానికి స్థూల దేశీయోత్పత్తి లెక్కింపులో అంతిమ వస్తుసేవలను మాత్రమే తీసుకోవడం జరుగుతుంది.
- వ్యవస్థీకృత రంగం: ఉత్పత్తి, ఉపాధి క్రమ పద్ధతిలో గల రంగాన్ని వ్యవస్థీకృత రంగం అందురు. ఈ రంగంలో పని చేసే వారికి వేతనంతో కూడిన సెలవులు ఉంటాయి. ఆరోగ్య, ఉద్యోగ భద్రత ఉంటుంది.
- **అవ్యవస్థీకృత రంగం:** ఉత్పత్తి, ఉపాధి క్రమ పద్ధతిలో లేని రంగాన్ని అవ్యవస్థీకృత రంగం అందురు. ఈ రంగంలో పని చేసే వారికి వేతనంతో కూడిన సెలవులు ఉండవు. ఆరోగ్య, ఉద్యోగ భద్రత ఉండదు.
- **అంతిమ వస్తువులు:** వినియోగదారుడు ప్రత్యక్షంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉండే వస్తువులను అంతిమ వస్తువులు అందురు. ఉదా: కారు, పుస్తకం

www.digitalsocialteacher.in

- మాధ్యమిక వస్తువులు: వేరొక వస్తువు ఉత్పత్తి ప్రక్రియలో ఉపయోగించే వస్తువులను మాధ్యమిక వస్తువులు అందురు. ఉదా: టైర్, ఇడ్లి పిండి.

1. బ్రాకెట్టులో ఇచ్చిన వాటి నుంచి సరైన వాటితో ఖాళీలు పూరించండి.

   i. ఉత్పత్తితో సమానంగా సేవారంగంలో ఉపాధి పెరగలేదు ( పెరిగింది/ పెరగలేదు)

   ii. సేవా రంగంలోని కార్మికులు వస్తువులను ఉత్పత్తి చెయ్యరు. ( సేవా / వ్యవసాయం)

   iii. వ్యవస్థీకృత రంగంలోని అధిక శాతం కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంది. ( వ్యవస్థీకృత / అవ్యవస్థీకృత)

   iv. భారతదేశంలోని కార్మికులలో ఎక్కువ శాతం అవ్యవస్థీకృత రంగంలో పని చేస్తున్నారు. ( ఎక్కువ / తక్కువ)

   v. పత్తి సహజ ఉత్పత్తి, గుడ్డ పారిశ్రామిక ఉత్పత్తి. ( సహజ / పారిశ్రామిక)

## ½ మార్కు ప్రశ్నలు

1. క్రింది వాఖ్యాలను పరిశీలించండి.

   i. 2009-10 నాటికి అత్యధిక ఉపాధిని సేవారంగం కల్పించింది.

   ii. 1972-73 నాటికి అత్యధిక ఉపాధిని వ్యవసాయరంగం కల్పించింది.

   పై రెండు వాక్యాలలో ఏది సత్యం.

   ఎ. i మాత్రమే  బి. ii మాత్రమే  సి. i మరియు ii  డి. ఏది కాదు.

2. యంత్రాలతో వస్తువులను ఉత్పత్తి చేయటం ఏ ఆర్థిక రంగ పరిధిలోకి వస్తుంది? ద్వితీయ రంగం

3. భిన్నముగా ఉన్నదానిని గుర్తించండి  పరిశ్రమ

   గనులు తవ్వకం, పరిశ్రమలు, మత్స్య పరిశ్రమ, అటవీ పనులు

4. 2009-10 లో స్థూల దేశీయోత్పత్తిలో అత్యధిక వాటా కలిగిన రంగం? సేవా రంగం

5. మొదట జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

   కంటికి కనిపించని ఉత్పత్తి: సేవారంగం :: ప్రకృతి ప్రధాన పాత్ర : ?  ప్రాథమిక రంగం

6. GDP ని విస్తరించండి? స్థూల దేశీయోత్పత్తి

7. 2009-10 నాటికి ఎంత శాతం గ్రామీణ శ్రామికులు సేవా రంగంలో పనిచేస్తున్నారు? 15%

www.digitalsocialteacher.in

8. భిన్నముగా ఉన్నదానిని గుర్తించండి. పాలు అమ్మేవారు

పాలు అమ్మేవారు, బుట్టలు అల్లేవారు, బట్టలు కుట్టేవారు, కుండలు చేసేవారు.

9. సేవా రంగంలోని ఏ ఉప రంగం ప్రధాన పాత్రను పోషిస్తుంది? వ్యాపారం, హోటళ్ళు, రవాణా, ప్రసారాలు

10. మొదట జతలోని రెండు అంశాల మధ్య గల సంబంధం ఆధారంగా రెండవ జతను పూరించండి.

వేతనంతో కూడిన సెలవు: వ్యవస్థీకృత రంగం :: ఉపాధి భద్రత లేకపోవటం : ? అవ్యవస్థీకృత రంగం

11. స్థూల దేశీయోత్పత్తి అనేది ఒక సంవత్సరంలో ఉత్పత్తి చేసిన ___ మొత్తం విలువ. అంతమ వస్తు సేవలు

12. అత్యధిక మహిళా శ్రామికులు ఉపాధి పొందుతున్న రంగం? వ్యవసాయ రంగం

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

2. వేరుగా ఉన్నదానిని గుర్తించండి, కారణాలను చెప్పండి.

i. టీచరు, డాక్టరు, కూరగాయలు అమ్మే వ్యక్తి, న్యాయవాది.

పై వాటిలో వేరుగా ఉన్నది- కూరగాయలు అమ్మే వ్యక్తి. ఎందుకంటే ఇది ఒక్కటే వ్యవసాయ రంగానికి చెందగా, మిగతా మూడు సేవా రంగానికి చెందినవి.

ii. పోస్టుమాన్, చెప్పులుకుట్టే వ్యక్తి, సైనికుడు, పోలీసు కానిస్టేబుల్.

పై వాటిలో వేరుగా వున్నది- చెప్పులుకుట్టే వ్యక్తి. ఎందుకంటే ఇది ఒక్కటే పారిశ్రామిక రంగానికి చెందగా, మిగతా మూడు సేవా రంగానికి చెందినవి.

3. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనా? ఎందుకో వివరించండి.

i. ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించటం ఉపయోగకరమేనని నేను భావిస్తున్నాను.

ii. ఏఏ రంగం ఎంత విలువైన ఉత్పత్తులను చేస్తుంది. స్థూల జాతీయోత్పత్తిలో వివిధ రంగాల వాటాను తెలుసుకోవచ్చు

iii. ఏఏ రంగం ఎంతమందికి జీవనోపాధికల్పన చేస్తుందనే విషయం తెలుస్తుంది.

www.digitalsocialteacher.in

iv. ఏ ఏ రంగాలు వెనుకబడి వున్నాయో తెలుసుకొని, వాటి అభివృద్ధికి తగిన ప్రణాళికలను వేసి కృషిచేయవచ్చు.

v. పారిశ్రామిక రంగం పనితీరు, పురోగతి మరియు అభివృద్ధి అవకాశాలను, ఉపాధి కల్పన సామర్థ్యాలను అంచనా వేయగల్గుతాము.

vi. 'ఉద్యోగుల బదిలీ' ఏఏ రంగంల నుండి తరలిపోతున్నాయి. సేవారంగంలో సృష్టించబడిన నూతన వృత్తులను గురించి అవగతం అవుతుంది.

**4. ప్రతి రంగంలో స్థూల జాతీయోత్పత్తి లోనూ, ఉపాధిలోనూ దృష్టి ఎందుకు కేంద్రీకరించాలి? ఇంకా పరిశీలించాల్సిన ఇతర అంశాలు ఏమైనా ఉన్నాయా? వివరించండి.**

i. ఆర్థిక వ్యవస్థలోని మూడు రంగాలలో కూడా స్థూల జాతీయోత్పత్తిలోనూ, ఉపాధిలోనూ దృష్టి కేంద్రీకరించటం జరిగింది.

ii. ఎందుకంటే ఆర్థిక వ్యవస్థ నిర్మాణం ఎంత ఉత్పత్తి ఎంత చేయబడింది, ఉపాధి ఎంత కల్పించబడింది అనే దానిపైనే ఆధారపడి ఉంది.

iii. ఉత్పత్తి, ఉపాధి కాకుండా ఇంకా పరిశీలించవలసిన అంశాలు ఆయా రంగాలలో కల్పించబడిన సదుపాయాలు, ఉత్పాదకత మొదలగునవి.

**5. సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది.? కొన్ని ఉదాహరణలతో వివరించండి.**

సేవారంగం ఇతర రంగాలు అయిన వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కంటే దిగువ విధంగా భిన్నమైనది.

i. సేవారంగం కంటికి కనిపించని సేవలను ఉత్పత్తి చేయగా, మిగత రెండు రంగాలు కంటికి కనిపించే వస్తువులను ఉత్పత్తి చేస్తున్నాయి.

ii. ఉదాహరణకు వ్యవసాయరంగం కంటికి కనిపించే వివిధ ఆహార ధాన్యాలను పండించగా, ఆ ఆహార ధాన్యాలను ఇతర ప్రాంతాలకు తరలించటానికి కావలసిన కంటికి కనిపించని రవాణా సేవను సేవారంగం అందిస్తుంది.

iii. అదే విధంగా పారిశ్రామిక రంగం కంటికి కనిపించే వివిధ వస్తువులను తయారుచేయగా, వాటికి కావలసిన మార్కెటింగ్ సేవను సేవారంగం అందిస్తుంది.

**6. 'అల్ప ఉపాధి' అంటే ఏమిటి? పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి?**

i. ఒక వ్యక్తికి తన పూర్తి శక్తి మేరకు పని లభించకపోవటాన్ని అల్ప ఉపాధి అందురు. దీనినే ప్రచ్ఛన్న నిరుద్యోగిత అని కూడా పిలుస్తారు.

ii. గ్రామీణ ప్రాంతంలో ఐదుగురు అవసరమైన ఒక వ్యవసాయక పనిలో పది మంది పనిచేసి, ఆ పనిని ఒక పూటలో పూర్తిచేసి రెండవ పూట ఖాళీగా వుండటం.

iii. పట్టణ ప్రాంతంలో బిటెక్ చేసిన ఒక యువకుడు సైకిల్ షాపులో పనిచేయటం.

**౭. అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు కూలీ, భద్రత, వైద్యం మొదలైన అంశాలలో రక్షణ కావాలి. వివరించండి.**

i. దేశంలో ౯౨% కార్మికులు అవ్యవస్థీకృక రంగంలో పనిచేస్తున్నారు. అవ్యవస్థీకృత రంగంలో సంస్థలు సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.

ii. అవ్యవస్తీకృత రంగంలో ఉద్యోగులకు జీతాలు తక్కువ, భద్రత ఉండదు. ఎక్కువ పనికి ఎక్కువ వేతనం, ఆర్జిత సెలవులు, అనారోగ్యం సెలవులు ఉండవు.

iii. ఏ కారణం లేకుండానే ఉద్యోగస్తులను మానుకోమన వచ్చును. పని తక్కువగా ఉండే కొన్ని కాలాల్లో కొంత మందిని పని మాన్పించ వచ్చును.

కనుక, ఆర్థిక, సామాజికాభివృద్ధికి అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు రక్షణ, మద్దతు అవసరం

www.digitalsocialteacher.in

Prepared by:

**Rambabu Sunkari**

SA(SS)

ZPHS, Garudabilli

Vizianagaram Dt